Atal Pension Yojana

pfrda

# అటల్ పింఛను పథకం - తరచుగా అడిగే ప్రశ్నలు

**1) పింఛను అంటే ఏమిటి? నాకు దాని అవసరమేంటి?**

ప్రజలు సంపాదించలేని కాలంలోనూ పింఛను నెలవారీ ఆదాయాన్ని అందజేస్తుంది.

పింఛను ఆవశ్యకత:

- వయస్సుతో పాటే ఆదాయాన్ని సమకూర్చుకునే సామర్థ్యం తగ్గుతుంటుంది.
- సంపాందించే సభ్యులు విడిపోయి చిన్న కుటుంబాల సంఖ్య పెరుగుతున్నాయి.
- జీవిత ఖర్చులు పెరుగుతున్నాయి.
- జీవితకాలం పెరుగుతోంది.
- ఖచ్చితమైన నెలవారీ రాబడి వృద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవితాన్ని ఇస్తుంది.

**2) అటల్ పింఛను పథకం అంటే ఏమిటి?**

అటల్ పింఛను పథకం (ఏపీవై) భారతదేశంలోని అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికుల కోసం ప్రవేశపెట్టబడినది. ఏపీవై కింద ఖచ్చితమైన కనీస పింఛను నెలకు రూ. 1000/-, 2000/-, 3000/-, 4000/-, 5000/-, చొప్పున ఖాతాదారులు తాము పథకంలో చెల్లించిన మొత్తాన్ని అనుసరించి 60 సం॥ దాటిన తరువాత ఇవ్వబడుతుంది.

**3) ఏపీవైలో ఎవరు ఖాతాదారులుగా చేరవచ్చు?**

భారత పౌరుడు ఎవరైనా ఏపీవై పథకంలో చేరవచ్చు దానికి సంబంధించిన అర్హతా ప్రమాణాలు క్రింద సూచించబడ్డాయి.

ఎ) ఖాతాదారుడి వయస్సు 18 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండాలి.

బి) అతడు/ఆమె బ్యాంకు / పోస్టాఫీసు పొదుపు ఖాతా కలిగి ఉండాలి.

సి) పథకంలో నమోదు చేయించుకునే సమయంలో దరఖాస్తుదారుడు తన మొబైల్ నెంబర్‌ను, ఆధార్ నంబరును బ్యాంకుకు తెలియ చేసినట్లయితే ఎప్పటికప్పుడు తన ఎపివై ఖాతా వివరాలను తెలుసుకొనవచ్చును. కాని ఆధార్‌నంబరును తెలియ చేయటం పథకంలో చేరేటప్పుడు తప్పని సరికాదు.

**4) ప్రభుత్వం ఎన్ని సం॥లు సహ చందా చెల్లిస్తుంది?**

1 జూన్, 2015 నుంచి మార్చి 31, 2016 మధ్య కాలంలో ఈ పథకంలో చేరే వారికి ప్రభుత్వం నుంచి లభించే సహచందా మొత్తం 5 సంవత్సరాలు అందుబాటులో ఉంటుంది. అంటే 2015-2016 నుంచి 2019-20 వరకు సహచందా వర్తిస్తుంది. చట్టబద్ధమైన సామాజిక రక్షణ పథకాలు వర్తించని మరియు ఆదాయ పన్ను పరిధిలోకి రానివారికి ప్రభుత్వ సహచందా అందుబాటులో ఉంటుంది.

ప్రభుత్వ సహచందాను అర్హత కలిగిన చందాదారులకు (ప్రాన్ నంబర్) పి.ఎఫ్.ఆర్.డి.ఏ వారు కేంద్ర రికార్డు నిర్వహణ సంస్థలనించి, చందాదారు ఒక సంవత్సరానికి సంబంధించిన మొత్తం చందాను కట్టినట్లు ఆమోదం తీసుకొని, చందాదారు సంవత్సరానికి కట్టిన చందాలో 50% ని రూ. 1000/- మించకుండా చందాదారు బ్యాంకు / పోస్టాఫీసు పొదుపు ఖాతాలో ఆర్థిక సంవత్సరాంతములో జమ చేస్తారు.

**5) ఏ ఇతర సామాజిక రక్షణ లబ్ధిదారులకు ఏపీవై పథకంలో ప్రభుత్వం చెల్లించే సహచందాకు అర్హత లేదు?**

చట్టబద్ధమైన సామాజిక రక్షణ లబ్ధిదారులు ప్రభుత్వ సహచందా పొందేందుకు అనర్హులు. ఉదాహరణకు క్రింద సూచించిన సామాజిక రక్షణ పథకాల్లో సభ్యులకు ప్రభుత్వ సహచందా పొందేందుకు అర్హత లేదు.

ఎ) ఉద్యోగుల భవిష్య నిధి మరియు ఇతరాలు నిబంధనల చట్టం, 1952.

బి) బొగ్గు గనుల భవిష్య నిధి మరియు ఇతరాలు నిబంధనల చట్టం, 1948.

సి) అస్సాం తేయాకు తోటల భవిష్య నిది మరియు పింఛను నిధి పథకం చట్టం 1955.

డి) మత్స్యకారుల భవిష్య నిధి చట్టం, 1966.

ఇ) జమ్మూ మరియు కాశ్మీర్ ఉద్యోగుల భవిష్య నిధి చట్టం, 1961.

ఈ) మరే ఇతర చట్టబద్ధమైన సామాజిక రక్షణ పథకం.

**6) ఏపీవై క్రింద ఎంత మొత్తం పింఛనుగా అందించబడుతుంది?**

ఖచ్చితమైన కనీస పింఛను నెలకు రూ. 1000/-, 2000/-, 3000/-, 4000/-, 5000/-, చొప్పున ఖాతాదారులు తాము పథకంలో చెల్లించిన మొత్తాన్ని అనుసరించి 60 సం॥ దాటిన తరువాత ఇవ్వబడుతుంది.

**7) ఏపీవైలో చేరడం వలన ప్రయోజనాలేంటి?**

అటల్ పెన్షన్ యోజన ద్వారా వచ్చే కనీస పింఛను ప్రయోజనానికి ప్రభుత్వం హామీ ఇస్తుంది. అంటే ఒక వేళ పింఛను చందా పై వచ్చే ప్రయోజనం, హామీ ఇచ్చిన ప్రయోజనం కన్న తక్కువైతే చందా కట్టిన కాలం తర్వాత, ప్రభుత్వం ఆ తక్కువను భరించి కనీసంగా హామీగా ఇచ్చిన పింఛను చెల్లిస్తుంది. ఒకవేళ కనీస హామీ పింఛను కన్న పింఛను చందా వల్ల వచ్చే ప్రయోజనం ఎక్కువైతే, ఆ ఎక్కువ మొత్తాన్ని చందాదారు ఖాతాకు జమచేయడం జరుగుతుంది. అందువలన చందాదారుకు ఈ పథకం వలన అధిక ప్రయోజనాలు లభిస్తాయి.

1 జూన్ 2015 నుంచి 31 మార్చి 2016 లోపల ఎపివైలో చేరిన అర్హత కల్గిన ఖాతాదారులకు మరియు చట్టబద్ధమైన సామాజికరక్షణ పథకాలు వర్తించని మరియు ఆదాయపన్ను పరిధిలోనికి రాని వారికి ప్రభుత్వం కూడా ఖాతాదారు జమచేసిన దానిలో 50% కానీ రూ. 1000/-ని గాని ఏది తక్కువైతే అది సహ చందాగా ప్రతి సంవత్సరం చెల్లిస్తుంది. ప్రభుత్వం సహచందాను, 5 సంవత్సరాలు అనగా 2015-16 నుంచి 2019-20 వరకు చెల్లిస్తుంది. ప్రస్తుతం నేషనల్ పింఛను సిస్టమ్ చందాదారు తాను చందా కట్టిన మొత్తము మీద మరియు దాని మీద వచ్చిన పెట్టుబడి లాభాలపైన కొంత పరిమితి వరకు పన్ను రాయితీ లభిస్తుంది. నేషనల్ పింఛను సిస్టమ్ నించి విరమించుకున్నపుడు తాను అమ్ముకునే పింఛను ప్రయోజనలపై లభించే మొత్తం మీద కూడా పన్ను ఉండదు. చందాదారు పొందే పింఛను ఆదాయం మాత్రమే సాధారణ ఆదాయంగా పరిగణించి దాని మీద మాత్రమే వర్తించే పన్ను విధించబడును. ఇటువంటి పన్ను విధానాన్నే ఎపివై ఖాతాదారులకి వర్తింపచేయాలని ప్రతిపాదించబడింది.నేషనల్ పింఛను సిస్టమ్ ఖాతాదారులకి వర్తించే పన్ను విధానాన్ని ఎపివై ఖాతాదారులకి అందించటంపై నిర్ణయం తీసుకొనవలసి ఉన్నది.

**8) ఏపీవైలో పెట్టుబడులు ఏ విధంగా వినియోగించబడతాయి?**

పిఎఫ్ఆర్డీఏ, భారత ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి, ఎన్.పి.ఎస్.లైఫ్ / స్వావలంబన పథకం /ఎపివైకి సూచించిన మార్గదర్శకాల మేరకు ఏపీవైలోని మొత్తం వివిధ పథకాల్లో పెట్టుబడిగా పెట్టబడును.

**9) ఏపివై ఖాతా ప్రారంభించడానికి విధివిధానాలు ఏంటి?**

ఎ) ఏ బ్యాంకు / పోస్టాఫీసు శాఖలో పొదుపు ఖాతా ఉందో ఆ శాఖను సంప్రదించాలి లేదా ఖాతా లేనట్లయితే ఏదైనా బ్యాంకులో / పోస్టాఫీసులో పొదుపు ఖాతాను ప్రారంభించాలి.

బి) బ్యాంకు / పోస్టాఫీసు పొదుపు ఖాతా నంబరు ఇస్తూ ఏపివై ధరఖాస్తు పత్రాన్ని బ్యాంకు ఉద్యోగుల సహకారంతోనింపాలి .

సి) ఆధార్, మొబైల్ నెంబర్ అందచేయాలి. ఇది తప్పని సరికాదు, కానీ చందా వివరాలను బ్యాంకు వారు తెలియజేయటం కోసం అందచేయాల్సి ఉంటుంది.

డి) నెలవారీ / త్రైమాసిక / అర్థసంవత్సర చందా చెల్లింపు కోసం అవసరమైన మొత్తాన్ని బ్యాంకు / పోస్టాఫీసు పొదుపు ఖాతాలో నిల్వ ఉంచాలి.

**10) ఈ పథకంలో చేరేందుకు ఆధార్ సంఖ్య తప్పనిసరా?**

ఏపివై ఖాతా తెరిచేందుకు ఆధార్ సంఖ్య ఇవ్వడం తప్పనిసరికాదు. ఐతే సరియైన గుర్తింపు కోసం ఇవ్వవచ్చు.

**11) పొదుపు ఖాతా లేకుండా నేను ఏపివై ఖాతా ప్రారంభించవచ్చా?**

ఏపివైలో చేరాలంటే బ్యాంకు / పోస్టాఫీసు పొదుపు ఖాతా తప్పనిసరి.

**12) ఎపివై ఖాతాకు చందా చెల్లించే విధానం ఏమిటి?**

ఖాతాదారుల బ్యాంకు / పోస్టాఫీసు పొదుపు ఖాతా నుంచి చందాదారు సూచించిన విధంగా ప్రతినెలా కానీ, మూడు మాసాలకు కానీ, అర్థసంవత్సరానికి కానీ ఆటోమేటిక్‌గా చందాను బదలాయిస్తారు.

**13) ఎపివైకి చందా ఎంత ఉంటుంది?**

నెలవారీ / త్రైమాసికవారీ / అర్థసంవత్సర వారీ చందాలు ఖాతాదారు ఆశించిన నెలవారీ పింఛను మరియు ఖాతాదారు వయస్సుని బట్టి నిర్ణయించబడుతుంది. వివరాలు అనుబంధం 1లో చూడవచ్చు.

**14) ఏపివై చందా చెల్లించటానికి గడువు తేదీ ఏమిటి?**

నెలకి / మూడునెలలకు / అర్థసంవత్సరానికి ఎ.పి.వైకి కట్టే చందాను, నెలవారీకి నెలలో ఏరోజైనా గాని, త్రైమాసికంలో మొదటినెలలోగాని, అర్థసంవత్సరం మొదటినెలలోగాని బ్యాంకు / పోస్టాఫీసు పొదుపు ఖాతా నుంచి కట్టవచ్చును.

**15) చెల్లించాల్సిన గడువు తేదికి పొదుపు ఖాతాలో తగినంత నిల్వలేనట్లయితే ఏం జరుగుతుంది?**

ఖాతాదారు గడువు మీరిన చెల్లింపులకి అపరాధ వడ్డీ చెల్లించకుండా ఉండాలంటే బ్యాంకు / పోస్టాఫీసు పొదుపు ఖాతాలో గడువు తేదీకి ముందే తగినంత నిలవ ఉంచాలి. నెలవారీ / త్రైమాసిక / అర్థసంవత్సర చెల్లింపులకు నెలలో / త్రైమాసికంలో / అర్థసంవత్సరంలో మొదటి తేదీన అవసరమైన మొత్తం జమ చేయాలి. కానీ ఖాతాదారు బ్యాంకు / పోస్టాఫీసు పొదుపు ఖాతాలో నెలవారీ చెల్లింపుకు నెలలో చివరి తేదీ వరకు/ త్రైమాసిక చెల్లింపుకు త్రైమాసిక మొదటి నెలలో చివరి తేదీ వరకు/ అర్థ సంవత్సర చెల్లింపుకు అర్థ సంవత్సర మొదటి నెల చివరి తేదీ వరకు ఖాతాలో చెల్లింపునకు తగినంత మొత్తం లేని ఎడల డిఫాల్ట్‌గా పరిగణిస్తారు. తరువాతి నెలలో ఆలస్యంగా చేసే చెల్లింపులకి అపరాధ వడ్డీ కలిపి చెల్లించాలి. ఆలస్యంగా చేసే చెల్లింపులకు నెలకు 100 రూ చందా / లేక మిగిలిన భాగానికి, బ్యాంకులు ఒక రూపాయిని వసూలు చేయాలి. త్రైమాసిక/ అర్థసంవత్సర వాయిదాలకు ఆలస్యంగా చేసే చెల్లింపులకు అపరాధ వడ్డీని ఈ విధంగానే వసూలు చేయాలి. వసూలు చేసిన అపరాధ వడ్డీ ఖాతాదారు యొక్క పింఛను కార్పస్‌గా ఉంటుంది.

ఒక నెలకు / ఒక త్రైమాసికానికి / ఒక అర్ధసంవత్సరానికి చెల్లించే చందా, ఒక వాయిదాకు మించి ఆలస్యంగా చేసే చెల్లింపులను కూడా ఖాతాలో అవసరమైన మొత్తం ఉన్నంతవరకు బదలాయింపు చేయవచ్చును. వాయిదా వసూలు చేసిన ప్రతిసారీ, వాయిదా మీరినందు వల్ల వసూలు చేసే చార్జీలు కూడా వసూలు చేయబడతాయి. ఇది బ్యాంకుల అంతర్గత ప్రక్రియ. వాయిదా మీరిన చందా మొత్తాలను ఖాతాలో సరిపడ నిల్వ ఎప్పుడు ఉన్నా బదలాయించబడును.

**16) వరసగా చెల్లింపు డిఫాల్ట్ అవుతున్నట్లయితే ఎ.పి.వై ఖాతాకి ఏమవుతుంది?**

ఖాతాదారు ఎపివై ఖాతానించి ఖాతా నిర్వహణ ఖర్చులు మరియు దానికి సంబంధించిన చార్జీలు వసూలు చేయబడతాయి. ఖాతా నిర్వహణ ఖర్చులు, ఫీజులు మరియు అపరాధ వడ్డీ వసూలు చేయటం వలన ఖాతాదారు ఎపివై ఖాతా జీరోగా మారటం జరిగితే అటువంటి ఖాతాను వెంటనే మూసివేయటం జరుగుతుంది. ప్రభుత్వ సహ చందా పొందిన ఖాతాదారు యొక్క మూలనిధి నించి ప్రభుత్వ సహ చందా తీసివేయగా మిగిలిన మొత్తం ఖాతానిర్వహణ ఖర్చు, ఫీజులు మరియు అపరాధ వడ్డీకి సమానమై, ఖాతాదారు మూలనిధి జీరో ఐన పక్షంలో, ప్రభుత్వ సహ చందాని ప్రభుత్వానికి తిరిగి చెల్లించడం జరుగుతుంది.

**17) ఎపివై ఖాతాని నిర్వహించటంలో రుసుము, ఫీజులు ఎలా ఉంటాయి?** ఎపివై రుసుము, ఫీజుల పట్టిక

| మధ్యవర్తి | రుసుము శీర్షిక | సేవా రుసుము | సేకరించే విధానం |
|---|---|---|---|
| పాయింట్స్ ఆఫ్ ప్రెజన్స్ | (1) చందాదారు ఆరంభ రిజిస్ట్రేషను<br>(2) తరువాత కొనసాగడం | రూ. 120/- నుంచి 150/- చందాదారుల సంఖ్యను బట్టి<br>రూ. 100/- ఏడాదికి ఒక చందాదారుకి | స్వావలంబన్ పద్ధతిలో ఎపివై ప్రచారానికి, అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహక రుసుము |
| కేంద్ర రికార్డు నిర్వహణ సంస్థలు | (1) ఖాతా తెరవడానికయ్యే రుసుము<br>(2) ఖాతా నిర్వహణ రుసుము | రూ. 15/- ఏడాదికి ఒక ఖాతాకు<br>రూ. 40/- ఏడాదికి ఒక ఖాతాకు | యూనిట్ల రద్దు |
| పింఛను నిధి మేనేజర్లు | పెట్టుబడి నిర్వహణ ఫీజు | 0.0102% ఎయూఎమ్‌లో ఏడాదికి | నికర ఆస్తి విలువలో సర్దుబాటు చేయడం జరుగుతుంది. |
| సంరక్షకుడు | పెట్టుబడి నిర్వహణ ఫీజు | 0.0075% ఎలక్ట్రానిక్, మరియు 0.05% ఏడాదికి ఎయూఎమ్ భౌతిక విభాగానికి | నికర ఆస్తి విలువలో సర్దుబాటు చేయడం జరుగుతుంది. |

**18) ఈ పథకంలో చేరే సమయంలో నామినీ వివరాలు తెలియజేయడం అవసరమా?**

అవును. ఏపివై ఖాతాలో నామినీ వివరాలు అందజేయడం తప్పనిసరి. ఖాతాదారు వివాహితులైతే భాగస్వామి నామినీ అవుతారు. అవివాహితులైతే ఎవరినైనా నామినీగా పేర్కొనవచ్చు, అయితే వివాహం అయిన పిదప భాగస్వామి వివరాలు తెలియచేయవలెను. భాగస్వామి / నామినీల ఆధార్ వివరాలు అందచేయవచ్చు.

**19) నేను ఎన్ని ఏపివై ఖాతాలు ప్రారంభించవచ్చు?**

ఒక ఖాతాదారుడు కేవలం ఒకే ఒక ఏపీవై ఖాతా ప్రారంభించే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ఇది ప్రత్యేకమైనది. బహుళ ఖాతాలు అనుమతించబడవు.

**20) పింఛను మొత్తాన్ని తగ్గించుకునేందుకు లేదా పెంచుకునేందుకు వీలుగా నెలవారీ చెల్లింపులు తక్కువ లేదా ఎక్కువ చేసుకునే అవకాశం ఉందా?**

అందుబాటులోని నెలవారీ పింఛను మొత్తాల మేరకు ఖాతాదారులు పింఛను మొత్తాన్ని తగ్గించుకునేందుకు లేదా పెంచుకునేందుకు వీలుంది. ఈ మేరకు ఏడాదిలో ఒకసారి ఏప్రిల్ నెలలో ఆ సదుపాయం కల్పించబడినది.

**21) ఎపివై నుంచి ఉపసంహరించుకునేందుకు విధి విధానాలు ఏమిటి?**

**ఎ) 60 ఏళ్ళ వయస్సు వచ్చిన తరువాత**

60 ఏళ్ళ వయస్సు వచ్చిన తరువాత, చందాదారు హామీ ఇచ్చిన నెలవారీ కనీస పింఛనుకు కానీ, పెట్టుబడి ప్రయోజనాలు, ఎపివైలో హామీ ఇచ్చిన ప్రయోజనాల కన్నా ఎక్కువ ఉంటే అధిక నెలవారీ పింఛనుగానీ తీసుకొనటానికి బ్యాంకుకి దరఖాస్తు పెట్టుకొనవలెను. అదే నెలవారీ పింఛను మొత్తాన్ని ఖాతాదారు భాగస్వామికి (డిఫాల్ట్ నామినీ) ఖాతాదారు మరణించినపుడు చెల్లిస్తారు. ఒకవేళ ఖాతాదారు మరియు భాగస్వామి మరణించినపుడు, ఖాతాదారుకు 60 సం॥ వచ్చేవరకు జమ ఐన మూలనిధి మొత్తాన్ని నామినీకి చెల్లిస్తారు.

**బి) 60 సంవత్సరాలు నిండిన తరువాత చందాదారు ఏదైనా కారణం వల్ల మరణిస్తే**

చందాదారు మరణించినపుడు భాగస్వామికి పింఛను చెల్లిస్తారు. ఒకవేళ ఖాతాదారు మరియు భాగస్వామి మరణించినపుడు, ఖాతాదారుకు 60 సం॥వచ్చేవరకు జమ ఐన మూలనిధి మొత్తాన్ని నామినీకి చెల్లిస్తారు.

**సి) 60 ఏళ్ళలోపు పథకం నుంచి విరమణ**

60 ఏళ్ళలోపు పథకం నుంచి విరమించుకోవటానికి సాధారణంగా అనుమతించరు. అసాధారణ పరిస్థితుల్లో పిఎఫ్ఆర్డిఏ వారు అనుమతించవచ్చును, ఎన్.పి.ఎస్‌లో ముందుగానే విరమించుకునే పద్ధతిలో మాదిరిగా చందాదారు ముందుగానే మరణించినా లేక ప్రాణాంతక వ్యాధి వచ్చినప్పుడు కానీ, విరమించుకొనాలంటే ఒకవేళ చందాదారు, ప్రభుత్వ సహచందాను పొంది ఉంటే, అతను కట్టిన అసలు చందా, దానిమీద పొందిన నికర ఆదాయం మాత్రమే చెల్లిస్తారు (ఖాతానిర్వహణ ఖర్చులు మినహాయించుకొని) ప్రభుత్వ సహచందా మరియు దానిమీద పొందిన నికర ఆదాయం ఖాతాదారుకు చెల్లించరు.

**డి) చందాదారు 60 ఏళ్ల లోపు మరణిస్తే**

అప్పటి వరకు జమ అయిన మూలధనాన్ని మొత్తం భాగస్వామి/నామినీకి చెల్లిస్తారు. భాగస్వామి/నామినీకి పింఛను సదుపాయం ఉండదు.

**22) నా చెల్లింపుల స్థితిగతులను ఏ విధంగా తెలుసుకోవచ్చు?**

చందా చెల్లింపుల సమాచారం అనగా ప్రాన్ నెంబరు క్రియశీలం అవటం, ఖాతాలో నిల్వలు, చందా చెల్లింపుల జమ మొదలగు వివరాలు ఖాతాదారుడు నమోదు చేసుకున్న అధీకృత మొబైల్ నెంబరుకు సంక్షిప్త సందేశం (ఎస్ఎమ్ఎస్) ద్వారా తెలియజేయబడుతుంది. అంతేకాకుండా ఖాతాదారుకు తన ఎపివై ఖాతాకు సంబంధించిన వివరాలు స్టేట్‌మెంట్ ద్వారా సంవత్సరానికి ఒకసారి పంపించబడతాయి.

**23) నేను లావాదేవీల వివరాలు పొందగలనా?**

ఏపివై ఖాతా వివరాలు ఖాతాదారులకు ప్రతి సంవత్సరం తప్పకుండా అందజేయబడతాయి.

**24) ఒకవేళ నేను చిరునామా మారినట్లయితే ఏపీవై ఖాతాలో ఏ విధంగా చెల్లింపులు చేయవచ్చు?**

ఖాతాదారు చిరునామా మారినా చెల్లింపులకు అంతరాయం కలగకుండా బ్యాంకు వారు ఖాతాదారు పొదుపు ఖాతా నుంచి ఆటోడెబిట్ ద్వారా ఎపివై ఖాతాకు చెల్లింపు చేసే సదుపాయం ఉంటుంది.

**25) చందాదారు పథకంలో చేరిన తర్వాత భారతదేశంలో నివసించనట్లయితే వారి ఖాతా ఏమవుతుంది?**

ఈ పథకం భారతదేశంలో నివసించే వారికి మాత్రమే వర్తిస్తుంది. ఒకవళ చందాదారుడు భారతదేశంలో నివసించనట్లయితే (నాన్‌సిటిజన్) అప్పుడు ఎపివై ఖాతాను రద్దు చేసి అప్పటివరకు కట్టిన చందా మొత్తాన్ని, ఖాతాదారు 60సం॥ నిండకుండానే స్వచ్ఛందంగా విరమించుకుంటే ఎలా చెల్లింపు చేస్తారో అలానే చెల్లిస్తారు.

**26) ఇప్పటికే ఎన్.పి.ఎస్.లైఫ్ / స్వావలంబన్ పథకంలో ఖాతాదారులైతే ఏం జరుగుతుంది?**

**ఎ) ఖాతాదారుడు 18 సం॥ నుంచి 40 సం॥ మధ్యలో ఉన్నట్లయితే**

ప్రస్తుతం పై పథకంలోని చందాదారు ఎపివై పథకం నందు అర్హుడైనట్లయితే, కావాలంటే తిరిగి పై పథకంలో చేరే సదుపాయంతో ఎపివై పథకంలో చేరవచ్చు. ఎపివై పథకంలోకి మారే వారి కోసం అగ్రిగేటర్ మారే ప్రక్రియను పూర్తి చేస్తారు. చందాదారులు కూడా తమ స్వావలంబన్ ఖాతాను ఎపివైలోకి మార్చుకొనడానికి ప్రాన్ వివరాలతో సమీపంలోని అధీకృత బ్యాంకు శాఖను సంప్రదించవచ్చు.

స్వావలంబన్ పథకం నుంచి ఎపివైకు మారే ఖాతాదారులకు ప్రభుత్వం చెల్లించే సహచందా 5 సం॥ మించి ఉండదు. ఉదాహరణకు స్వావలంబన్ లబ్ధిదారుగా ఒక ఏడాది ఉండి, ప్రభుత్వ సహచందాను ఒక సంవత్సరానికి పొంది తరువాత ఎపివైకి మారితే ప్రభుత్వ సహచందా మిగిలిన 4 ఏళ్ళు మాత్రమే అందుతుంది.

స్వావలంబన్ ఖాతాదారులు ఎపివైకి మారి, తిరిగి మళ్ళీ స్వావలంబన్ పథకంలోకి వెళ్ళిపోతే, అర్హులైతే 2016-2017 వరకే ప్రభుత్వ సహ చందాని పొందుతారు. కాని ఎన్‌పిఎస్ స్వావలంబన్ ఖాతా మాత్రం ఆ పథకం క్రింద వారికి 60 ఏళ్ళు నిండే వరకు కొనసాగుతుంది.

18 సం॥ నుంచి 40 సం॥ల మధ్య వయస్సున్న ప్రస్తుత స్వావలంబన్ చందాదారు జమచేసిన మొత్తాన్ని వారు ఎపివైకి మారితే అదే ప్రాన్ క్రింద పథకం నించి బయటకు వెళ్లిపోయే వరకు చందాదారు యొక్క అదనపు సంపదగా ఉంచుతారు. ఈ అదనపు మొత్తాన్ని పెంచిన పింఛను ప్రయోజనంగా కాని, ఒకే సారి తీసుకోవడానికి గాని అనుమతిస్తారు.

స్వావలంబన్ చందాదారు ఎపివైకి మారినట్లయితే వారు ఆశించిన పింఛన్ మరియు వయస్సు ఆధారంగా ఈ పథకంలో కట్టవలసిన చందాను అనుబంధం-1లో పొందుపరచిన విధంగా చెల్లింపు చేయవలసి ఉంటుంది.

**బి) ఖాతాదారులు 40 సం॥ పైబడి ఉన్నట్లయితే?**

40 సం॥ దాటిన స్వావలంబన్ ఖాతాదారులు ఈ పథకంలో కొనసాగటానికి ఇష్టపడకపోతే చందా మొత్తాన్ని ఒకేసారి తీసుకొని పథకం నుంచి పూర్తిగా విరమించుకొనవచ్చును లేకపోతే 60 సం॥ వరకు వేచి ఉండి, ఆ తరువాత పింఛను పొందడానికి అర్హత పొందవచ్చును.

**27. నేను ప్రస్తుతం ఎ.పి.వై చందాదారుడిని అయినట్లయితే, నేను ఆటోడెబిట్ ద్వారా చెల్లించే నెలవారీ చందాను త్రైమాసికంగా గాని, అర్ధసంవత్సరానికీ గాని నా వీలును బట్టి మార్చుకొనవచ్చునా?**

అవును, చందాదారు ఆటోడెబిట్ పద్ధతిని(నెలవారీగా / త్రైమాసికంగా / అర్ధసంవత్సవారీగా) సంవత్సరానికి ఒకసారి ఏప్రిల్ మాసంలో మార్చుకొనవచ్చును.

**28. నాకు 40సం॥ వయస్సు దాటినట్లయితే నేను ఎ.పి.వై లో చేరవచ్చునా?**

లేదు, ఒక వ్యక్తి 18సం॥ నుంచి 39సం॥ల 364రోజుల వరకే ఎ.పి.వైలో చేరవచ్చును.

వివిధ వయస్సులలో ఎపివైలో చేరే వారికి, వివిధ పింఛను కనీస హామీ మొత్తములను పొందటానికి నెల/త్రైమాసిక/అర్ధసంవత్సర చందా వివరాలు మరియు నామినీకి మూలనిధి చెల్లింపు వివరాలు

| | | హామీ ఇచ్చిన నెలవారీ కనీస పింఛను రూ. 1000/- | | | హామీ ఇచ్చిన నెలవారీ కనీస పింఛను రూ. 2000/- | | | హామీ ఇచ్చిన నెలవారీ కనీస పింఛను రూ. 3000/- | | | హామీ ఇచ్చిన నెలవారీ కనీస పింఛను రూ. 4000/- | | | హామీ ఇచ్చిన నెలవారీ కనీస పింఛను రూ. 5000/- | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| నామినీకి మూలనిధి చెల్లింపు | | రూ. 1.7 లక్షలు | | | రూ. 3.4 లక్షలు | | | రూ. 5.1 లక్షలు | | | రూ. 6.8 లక్షలు | | | రూ. 8.5 లక్షలు | | |
| చేరేనాటికి వయస్సు | కట్టే సమయం | నెలవారీ చందా | త్రైమాసిక చందా | అర్ధసంవత్సర చందా | నెలవారీ చందా | త్రైమాసిక చందా | అర్ధసంవత్సర చందా | నెలవారీ చందా | త్రైమాసిక చందా | అర్ధసంవత్సర చందా | నెలవారీ చందా | త్రైమాసిక చందా | అర్ధసంవత్సర చందా | నెలవారీ చందా | త్రైమాసిక చందా | అర్ధసంవత్సర చందా |
| 18 | 42 | 42 | 125 | 248 | 84 | 250 | 496 | 126 | 376 | 744 | 168 | 501 | 991 | 210 | 626 | 1239 |
| 19 | 41 | 46 | 137 | 271 | 92 | 274 | 543 | 138 | 411 | 814 | 183 | 545 | 1080 | 228 | 679 | 1346 |
| 20 | 40 | 50 | 149 | 295 | 100 | 298 | 590 | 150 | 447 | 885 | 198 | 590 | 1169 | 248 | 739 | 1464 |
| 21 | 39 | 54 | 161 | 319 | 108 | 322 | 637 | 162 | 483 | 956 | 215 | 641 | 1269 | 269 | 802 | 1588 |
| 22 | 38 | 59 | 176 | 348 | 117 | 349 | 690 | 177 | 527 | 1045 | 234 | 697 | 1381 | 292 | 870 | 1723 |
| 23 | 37 | 64 | 191 | 378 | 127 | 378 | 749 | 192 | 572 | 1133 | 254 | 757 | 1499 | 318 | 948 | 1877 |
| 24 | 36 | 70 | 209 | 413 | 139 | 414 | 820 | 208 | 620 | 1228 | 277 | 826 | 1635 | 346 | 1031 | 2042 |
| 25 | 35 | 76 | 226 | 449 | 151 | 450 | 891 | 226 | 674 | 1334 | 301 | 897 | 1776 | 376 | 1121 | 2219 |
| 26 | 34 | 82 | 244 | 484 | 164 | 489 | 968 | 246 | 733 | 1452 | 327 | 975 | 1930 | 409 | 1219 | 2414 |
| 27 | 33 | 90 | 268 | 531 | 178 | 530 | 1050 | 268 | 799 | 1582 | 356 | 1061 | 2101 | 446 | 1329 | 2632 |
| 28 | 32 | 97 | 289 | 572 | 194 | 578 | 1145 | 292 | 870 | 1723 | 388 | 1156 | 2290 | 485 | 1445 | 2862 |
| 29 | 31 | 106 | 316 | 626 | 212 | 632 | 1251 | 318 | 948 | 1877 | 423 | 1261 | 2496 | 529 | 1577 | 3122 |
| 30 | 30 | 116 | 346 | 685 | 231 | 688 | 1363 | 347 | 1034 | 2048 | 462 | 1377 | 2727 | 577 | 1720 | 3405 |
| 31 | 29 | 126 | 376 | 744 | 252 | 751 | 1487 | 379 | 1129 | 2237 | 504 | 1502 | 2974 | 630 | 1878 | 3718 |
| 32 | 28 | 138 | 411 | 814 | 276 | 823 | 1629 | 414 | 1234 | 2443 | 551 | 1642 | 3252 | 689 | 2053 | 4066 |
| 33 | 27 | 151 | 450 | 891 | 302 | 900 | 1782 | 453 | 1350 | 2673 | 602 | 1794 | 3553 | 752 | 2241 | 4438 |
| 34 | 26 | 165 | 492 | 974 | 330 | 983 | 1948 | 495 | 1475 | 2921 | 659 | 1964 | 3889 | 824 | 2456 | 4863 |
| 35 | 25 | 181 | 539 | 1068 | 362 | 1079 | 2136 | 543 | 1618 | 3205 | 722 | 2152 | 4261 | 902 | 2688 | 5323 |
| 36 | 24 | 198 | 590 | 1169 | 396 | 1180 | 2337 | 594 | 1770 | 3506 | 792 | 2360 | 4674 | 990 | 2950 | 5843 |
| 37 | 23 | 218 | 650 | 1287 | 436 | 1299 | 2573 | 654 | 1949 | 3860 | 870 | 2593 | 5134 | 1087 | 3239 | 6415 |
| 38 | 22 | 240 | 715 | 1416 | 480 | 1430 | 2833 | 720 | 2146 | 4249 | 957 | 2852 | 5648 | 1196 | 3564 | 7058 |
| 39 | 21 | 264 | 787 | 1558 | 528 | 1574 | 3116 | 792 | 2360 | 4674 | 1054 | 3141 | 6220 | 1318 | 3928 | 7778 |
| 40 | 20 | 291 | 867 | 1717 | 582 | 1734 | 3435 | 873 | 2602 | 5152 | 1164 | 3469 | 6869 | 1454 | 4333 | 8581 |